


RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :297 సంపాదకులు: కలిచేటి వెంకయ్య బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



# కృష్ణాజలాలతో
## కుప్పం ప్రాంతం సస్యశ్యామలం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

హంద్రీ-నీవా సుజల స్రవంతి నుండి కుప్పం బ్రాంచి కెనాల్‌కు చేరిన కృష్ణాజలాలకు జల హారతి

కుప్పం నియోజకవర్గంలోని ప్రతి చెరువుకూ నీరందిస్తాం



**కుప్పం సింధూరదర్శిని**
కుప్పం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా హంద్రీ--నీవా సుజల స్రవంతి రెండో దశలో కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలను మరింత విస్తృతంగా వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీ-నీవా కుప్పం బ్రాంచి కెనాల్‌కు కృష్ణాజలాలు చేరిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి ఇచ్చి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృష్ణమ్మకు పసుపు కుంకుమ పూలు సరే సమర్పించి కొబ్బరికాయకొట్టి కుప్పం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కుప్పం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కృష్ణాజలాల రాకతో సాగు, తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడిందని ఆయన తెలిపారు. కుప్పం అభివృద్ధిలో నీటి వనరుల పెంపునకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, నీరు అందుబాటులో ఉంటే వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతాయని సీఎం వివరించారు. గత ఏడాది కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా మిగతా 2లో...

# డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

వైసీపీకి మంత్రి నారా లోకేశ్ సవాల్

ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక

తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్

డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి

150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్

కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం



**విజయవాడ సింధూరదర్శిని:**
ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా మిగతా 2లో...

# పిఠాపురంలో రూ.1,500కోట్ల అభివృద్ధి పండుగ

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతా: పవన్

చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్

కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్

నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



**కాకినాడ, సింధూరదర్శిని:**
పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, మిగతా 2లో...





# వైభవంగా స్వామివారికి తిరు కళ్యాణ మహోత్సవం



**కాణిపాకం (సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ;** కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా శాస్త్రోత్తంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, మరియు ఈ.వో పెంచల కిషోర్, దంపతులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వసంత, కృష్ణవేణి, శ్రీవాణి కల్యాణోత్సవ ఉభయదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రవాయుగుండంగా బలపడిన వాయుగుండం

**అమరావతి సింధూరదర్శిని:** పశ్చిమమధ్య ,దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 7 కి.మీ వేగంతో పశ్చిమ దిశగా కదులుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది ప్రస్తుతానికి గోపాల్‌పూర్‌కు 150 కి.మీ, కళింగపట్నానికి 140 కి.మీ, ఒడిశాలోని పూరీకి 210 కి.మీ, విశాఖపట్నానికి 220 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని వెల్లడించారు. ఇది రేపు రాత్రికు తీవ్రవాయుగుండంగా ఉత్తర కోస్తా - దక్షిణ ఒడిశా తీర ప్రాంతలైన విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని తెలిపారు. రేపు, ఎల్లుండి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లు , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, మిగతా 2లో...



# డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)



తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు. చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా? తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

### జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

### టీడీపీకి సేవే లక్ష్యం

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

### పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

### పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

### అనంతపురంలో సేవాభావం

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

### పరిటాల కుటుంబంతో అనుబంధం

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

### రాప్తాడులో కార్యకర్తలకు అండగా

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

# తీవ్రవాయుగుండంగా బలపడిన వాయుగుండం

(మొదటిపేజీ తరువాయి)

అల్లూరి,పోలవరం,విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి , ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం రాత్రి 8 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా పలాసలో 100.7 మిమీ, తాళభద్రలో 98 మిమీ, రావివలసలో 93.6మిమీ, సంతబోమ్మాళిలో 88.1మిమీ, కోట బోమ్మాళిలో 87.5మిమీ, మదనపురంలో 83.6మిమీ, హరిపురంలో 74 మిమీ, అల్లూరి జిల్లా గంపరైలో 71.5మిమీ, శ్రీకాకుళం జిల్లా విజయరామ పురంలో 71మిమీ, జాలుమూరులో 70.5మిమీ, సైరిగాంలో 70.3మిమీ, నర్సన్నపేటలో 69.2మిమీ, విశాఖ జిల్లా మధురవాడలో 69 మిమీ, నంద్యాల జిల్లా కానాలలో 65.5మిమీ, విశాఖ జిల్లా ఆనందపురంలో65.5మిమీ చొప్పున భారీ వర్షాలు నమోదైనట్లు వివరించారు.

# కృష్ణాజలాలతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం





(మొదటిపేజీ తరువాయి)

కృష్ణాజలాలను తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని, ఇప్పుడు నియోజకవర్గంలోని సాధ్యమైన ప్రతి చిన్న నీటివనరును కృష్ణాజలాలతో నింపి కుప్పాన్ని మరింత సస్యశ్యామలం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.హంద్రీ–నీవా కుప్పం బ్రాంచి కెనాల్ పుంగనూరు బ్రాంచి కెనాల్‌లో 207.800 కిలోమీటర్ వద్ద ప్రారంభమై 131.200 కిలోమీటర్ల మేర కొనసాగుతూ కుప్పం సమీపంలోని పరమసముద్రం చెరువు వద్ద ముగుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎత్తిపోతలతో పాటు గురుత్వాకర్షణ ఆధారంగా పనిచేసే ఈ కాలువలో మూడు ఎత్తిపోతల కేంద్రాలు ఉన్నాయని, కాలువ ద్వారా నీటిని తరలించేందుకు 48 నీటి విడుదల మార్గాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కుప్పం బ్రాంచి కెనాల్‌ను తొలుత పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చిన్న నీటిపారుదల చెరువులకు నీరందించడంతో పాటు 6,300 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే విధంగా రూపొందించినట్లు సీఎం తెలిపారు. కాలువలోని ప్రారంభ భాగంలో 216 క్యూసెక్కులు, మూడో ఎత్తిపోతల కేంద్రం తర్వాత చివరి వరకు 161 క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉందన్నారు. 2025-26 నీటి నియంత్రణ



సంవత్సరంలో ఆగస్టు 21న పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి కుప్పం బ్రాంచి కెనాల్‌లోకి నీరు చేరిందని, ఆగస్టు 25న 131.200 కిలోమీటర్ల దూరంలోని పరమసముద్రం చెరువు వరకు కృష్ణాజలాలు చేరాయని ముఖ్యమంత్రి తెలిపారు. గత వాటర్ సీజన్‌లో లక్ష్యంగా నిర్దేశించిన 110 చెరువులకు మించి 133 చెరువులను పూర్తిగా నింపి 759.21 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని అందించామని, దీనివల్ల 6,965 ఎకరాల ఆయకట్టు ప్రయోజనం పొందిందని వివరించారు. మరో 29 చిన్న నీటిపారుదల చెరువులకు 46.15 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని పాక్షికంగా అందించినట్లు తెలిపారు.చెరువులు నిండడంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా మెరుగుపడిందని, దాని ఫలితంగా సాగు కార్యకలాపాలు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలోని రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు గ్రామాల తాగునీటి అవసరాలను కూడా తీర్చేలా హంద్రీ––నీవా నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.కుప్పం




నియోజకవర్గంలోని సాధ్యమైన అన్ని చిన్న నీటిపారుదల చెరువులను కుప్పం బ్రాంచి కెనాల్ నీటితో నింపాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు కుప్పం, శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం నాలుగు మండలాల్లో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో సర్వే పూర్తయిందని, కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక కూడా సిద్ధమైందని వివరించారు.మొత్తం రూ.439.640 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రణాళిక ద్వారా నాలుగు మండలాల్లో 418 చిన్న నీటిపారుదల చెరువులకు కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా నీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

గుడుపల్లె మండలంలో 96 చెరువులకు రూ.207.140 కోట్లతో నీరందించే పనులతో పాటు పారిశ్రామిక ప్రాంత అవసరాల కోసం 200 మిలియన్ క్యూబిక్ అడుగుల నిల్వ సామర్థ్యంతో కలివానక రిజర్వాయర్‌ను ప్రతిపాదించినట్లు చెప్పారు.

రామకుప్పం మండలంలో 128 చెరువులకు రూ.101.830 కోట్లతో, శాంతిపురం మండలంలో 87 చెరువులకు రూ.78 కోట్లతో, కుప్పం మండలంలో 107 చెరువులకు రూ.63.570 కోట్లతో నీరందించేలా ప్రణాళిక రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. కుప్పం నియోజకవర్గాన్ని కేవలం ఒక నియోజకవర్గంగా కాకుండా సమగ్రంగా అభివృద్ధి చెందిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తూ కుప్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కృష్ణాజలాలు కుప్పం నేలను తడపడం ద్వారా రైతులకు భరోసా, గ్రామాలకు తాగునీటి భద్రత, భవిష్యత్ అభివృద్ధికి



బలమైన పునాది ఏర్పడుతుందని సీఎం అన్నారు.ఈ సందర్భంగా గుండిశెట్టిపల్లె కేబిసి వద్దా పండుగ వాతావరణం సంతరించుకుంది. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చే కార్యక్రమాన్ని తిలకించేందుకు కుప్పం నియోజకవర్గ ప్రజలు, రథులు, మహిళలు అశేషంగా తరలివచ్చారు. గ్రామీణ సాంస్కృతిక కార్యక్రమాలతో.. ఆ ప్రాంతంలో ఉత్సవ వాతావరణం నెలకొంది.ఆ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు, శాసనమండలి సభ్యులు డా. కంచర్ల శ్రీకాంత్, డా. వి.ఎం. థామస్, చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, కుప్పం మున్సిపల్ చైర్మన్ వి. పిళ్లారాత్, కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.అలాగే చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తిరుభూషణ్‌కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, జలవనరుల శాఖ సీఈ ఎం.ఎల్.ఎస్. వీరప్రసాద్, విఠల్ ప్రసాద్, . ఎస్ ఈ మురళీకుమార్ లతో పాటు ఇతర అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



# పిఠాపురంలో రూ.1,500కోట్ల అభివృద్ధి పండుగ

(మొదటిపేజీ తరువాయి)

పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.








## నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరు సాధించాలి

**కమిషనర్ వై ఓ. నందన్**

నెల్లూరు (సింధూరదర్శిని) 22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ వారాంతపు సమీక్షా సమావేశం లో భాగంగా మంగళవారం రెవెన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కమీషనర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరూ సాధించాలని సూచించారు. కార్యదర్శులు అందరూ ప్రతిరోజూ సచివాలయ పరిధిలో క్రొత్తగా నిర్మించిన నూతన భవనములు, ఖాళీ స్థలములు పన్నులు, అదనపు అంతస్తులు నిర్మించిన భవనాలను, కమర్షియల్ భవనములు, నిర్మించిన భవనాలను గుర్తించి అవి ఖచ్చితంగా ఆస్తి పన్ను, పరిధిలోకి తీసుకురావాలని, అలాగే ఇప్పటివరకు ఆస్తి పన్ను చెల్లించకుండా కాలయాపన చేయుచున్న బకాయిదారులను నేరుగా కలిసి ఆస్తి పన్ను చెల్లింపు జరిగేలా సత్వర చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలోపు సమస్యను నాణ్యంగా పరిష్కరించి తద్వారా రీఓపెన్ కాకుండా సమస్య పునరావృతం కాకుండా పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ ఆదేశించారు. రెవిన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వారికి సంబంధించిన అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజు విధిగా ఉదయం సచివాలయ పరిధిలో పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ వారి వారి లాగిన్లలో ఉన్నటువంటి వివిధ పౌర సేవలకు సంబంధించిన సేవలను నిర్దేశించిన సమయము లోపల పరిశీలించి తదుపరి అనుమతుల కొరకు అధికారులకు పంపవలసిందిగా ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ. వాసు బాబు, రెవిన్యూఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సచివాలయ పరిపాలనాకార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వారక తిరుమల నుండి గణపయ్యకు పట్టు వస్త్రాలు

**ఆలయ ఈవో పెంచల కిషోర్**



కాణిపాకం ( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్ శ్రీ స్వామి వారి దేవస్థానం 2026 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ద్వారక తిరుమల (చిన్న తిరుపతి) ఏలూరు జిల్లా నుండి వరసిద్ధి వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన ద్వారక తిరుమల దేవస్థానం డిప్యూటీ ఈ.వో భద్రాజి ఆలయ ప్రధాన అర్చకులు అధికారులు, సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ,ఈ.వో పెంచల కిషోర్ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివప్రసాద్, కృష్ణవేణి, శ్రీవాణి, అనసూయ, వసంత, అర్చకులు, వేద పండితులు, కాణిపాకం దేవస్థానం ఏఈఓ రవీంద్రబాబు, ధనపాల్,ధనంజయ, సూపర్డెంట్లువాసు, కోదండపాణి, ద్వారక తిరుమల దేవస్థానం సూపర్డెంట్ హైగ్రీవాచార్యులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం పై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు



తిరుపతి (సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ తిరుపతి జిల్లా; డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్‌ను సెప్టెంబర్ 25 లోపు అప్‌డేట్ చేయకపోతే లైసెన్స్ రద్దవుతుందని, చెల్లుబాటు కోల్పోతుందని సోషల్ మీడియా, వాట్సాప్‌లలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు ఈ ప్రచారాన్ని నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అయితే రవాణా శాఖ సేవలు, చలానాలు, రెన్యువల్ తదితర సమాచారాన్ని సకాలంలో పొందేందుకు డ్రైవింగ్ లైసెన్స్‌కు ప్రస్తుత మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవడం ప్రయోజనకరమని తెలిపారు. ధ్రువీకరించని సందేశాలను ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా, రవాణా శాఖకు సంబంధించిన సమాచారాన్ని అధికారిక వర్గాల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని వాహనదారులకు సూచించారు.

# నెల్లూరు జిల్లాలో మౌలిక వసతుల సువర్ణాధ్యాయం

**నెల్లూరు కార్పొరేషన్‌లో 240 కోట్లతో 24 అభివృద్ధి పనులు**

**కుప్పం నుంచి సీఎంచంద్రబాబు, విశాఖ నుంచి మంత్రి నారాయణ వర్చువల్ సందేశం**

**హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం కింద జిల్లావ్యాప్తంగా 62 అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన**



నెల్లూరు( సింధూరదర్శిని)22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; నెల్లూరు జిల్లా చరిత్రలోనే మరపురాని విధంగా మైపాడు గేట్ సెంటర్‌లోని డిజిపి కళ్యాణ మండపంలో నగరపాలక సంస్థ మరియు మున్సిపాలిటీల పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సభారంభంలో వేదికపై ఉన్న ప్రజాప్రతినిధులు మరియు నాయకులు ముందుగా దివ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా ప్రారంభించగా, ఈ శంకుస్థాపన మహోత్సవంలోనే నగరాభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించి ప్రారంభించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 380కోట్ల అంచనా వ్యయంతో 62 అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగ్గా, అందులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో మంజూరైన 240 కోట్ల భారీ బడ్జెట్ విలువైన 24 అభివృద్ధి పనులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేయర్ సుజాత, మరియు కార్పొరేషన్ కమిషనర్ నందన్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో పట్టణ ప్రాంతాల్లో రహదారులు, సెంట్రల్ మీడియన్స్, సెంట్రల్ లైటింగ్, పార్కులు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. ఇక జిల్లాలోని కావలి మున్సిపాలిటీ పరిధిలో 8 పనులకు 40 కోట్లు, గూడూరు మున్సిపాలిటీలో 12 పనులకు 30 కోట్లు, ఆత్మకూరు మున్సిపాలిటీలో 6 పనులకు 29 కోట్లు, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో 5 పనులకు 22 కోట్లు, అల్లూరు నగర పంచాయతీ పరిధిలో 7 పనులకు 19 కోట్లు చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఈ చారిత్రాత్మక ఘట్టం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 8,000 కోట్ల హామ్ పనులకు కుప్పం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి సందేశమివ్వగా, విశాఖ పట్నం నుంచి పురపాలకశాఖమంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కృషి వల్లే ఈ నిధుల మంజూరు సాధ్యమైందని, జిల్లాను సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు..అలాగే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూలి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ మరియు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 872 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ విజయోత్సాహంతో టీడీపీ నాయకులు, శ్రేణులు మరియు కార్యకర్తల అపూర్వ జనసందోహంతో డిజిపి కళ్యాణ మండపం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయి శంకుస్థాపన వేడుక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ అభివృద్ధి వేడుకలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జడ్పిటిసి విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, మరియు రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు తదితర ప్రముఖ నేతలందరూ విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని మహోజ్వలంగా విజయవంతం చేశారు.






# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్రకార్యదర్శి, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మట్టం శ్రావణిరెడ్డి**

కందుకూరు సింధూర దర్శిని: అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి , కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో మౌలిక వసతులు అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైబ్రిడ్ యాన్యుటి మోడల్ కింద 30 కోట్లతో కందుకూరు పట్టణంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గూడూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరిగాయని, గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి లేదని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైబ్రిడ్ యూనిటీ మోడల్ హెచ్ ఏ ఎం ద్వారా వర్చువల్‌గా మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని నాయకులు కార్యకర్తలు వీక్షించారు. అభివృద్ధి పనుల శిలాఫలక బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో నేను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు అనేక వార్డుల్లో సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మించడం జరిగిందని, టిడిపి ప్రభుత్వంలోనే అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. గతంలో నన్ను ఓడించి వైసిపి పార్టీని ప్రజలు గెలిపించారని అయితే ఐదు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్ ఏ ఎం ద్వారా మున్సిపాలిటీకి 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని పట్టణంలోని పార్కులు సిసి రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు తెలుసుకోవాలని ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పార్కులు పలు వార్డుల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈసమావేశం లో కిరణ్‌కుమార్, బిల్లు చెంచు రామయ్య, భాస్కర్‌రెడ్డి, రహీం,పులిమి శ్రీనివాసులు, శివకుమార్, చంద్రమౌళి, శ్రీనివాసులు మునిగిరీష్, దయాకర్, ప్రణీత్ యాదవ్, బాలకృష్ణనాయుడు, వెంకటేశ్వరరాజు, ఇజ్రాయిల్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల నుండి గణపయ్యకు పట్టు వస్త్రాలు : ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి సిద్ధిబుద్ధి సమేత స్వామివారికి తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరపున డిప్యూటీ ఈవో బి.భాస్కర్ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఈ.ఓ పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ ప్రసాద్, అనసూయ, కృష్ణవేణి, శ్రీవాణి, వసంత, ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, ధనంజయ, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# 90కోట్లతో ఆత్మకూరులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి - ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి మరో ముందడుగు

రూ.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల పనులకు శ్రీకారం

ఆత్మకూరు మున్సిపాలిటీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న మంత్రి ఆనం



ఆత్మకూరు( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టనున్న రూ.29 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.11,359 కోట్ల విలువైన పనులకు సీఎం ఏకకాలంలో శ్రీకారం చుట్టారు. ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వర్చువల్ శంకుస్థాపన అనంతరం ఆత్మకూరులో చేపట్టనున్న రూ.29కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకాన్ని మంత్రి ఆనం ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టనున్న రూ.29 కోట్ల పనులతో ఆత్మకూరు మున్సిపాలిటీకి మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. మంజూరైన నిధుల్లో ప్రాధాన్యత క్రమంలో రూ.27 కోట్లను సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వినియోగించనున్నట్లు చెప్పారు.ఆత్మకూరు పట్టణ డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అదనంగా రూ.12 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. అమృత్-2 పథకం కింద ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి కనెక్షన్ అందించడంతో పాటు, రాబోయే 20ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.6.5కోట్లతో చేపట్టిన నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని, త్వరలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో పాటు నాగులపాడు జంక్షన్ వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.గత ఐదేళ్లలో ఆత్మకూరు అభివృద్ధికి రూ.21 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మంత్రి ఆనం విమర్శించారు. విద్యుత్ బకాయిలు, ప్రచార కార్యక్రమాలకే గత ప్రభుత్వం నిధులను వినియోగించిందని ఆరోపించారు. రూ.6కోట్లకు పైగా ఖర్చు చేసిన జగనన్న కాలనీల్లో ప్రస్తుతం కేవలం 94మంది మాత్రమే నివసిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఆరు నెలల్లో ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.90 కోట్ల విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణాన్ని గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# పట్టణాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లల్లో అభివృద్ధి

పనులను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఈ కార్యక్రమానికి తిరుపతి నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, నగరపాలక కమీషనర్ జయ కృష్ణ, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, అధికారులు



తిరుపతి ( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ తిరుపతి జిల్లా ; పట్టణాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లల్లో వివిధ అభివృద్ధి పనులను కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పట్టణ స్థానిక సంస్థలల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు, 123 మున్సిపాలిటీల్లో రూ.7469 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ, తుడా చైర్మన్ డాలర్ దివాకర్, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ,, పనబాక లక్ష్మి, నరసింహయాదవ్, రుద్ర కోటి శివ, వివిధ బోర్డు నెంబర్లు చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు రూ.5,800 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో సుమారు రూ.206కోట్ల విలువైన పనులు ప్రారంభమవుతున్నాయని, ఒక్క తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోనే రూ.106కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈపనుల ద్వారా పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ తదితర మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పారిశుద్ధ్యం, భద్రతతో పాటు మెరుగైన పట్టణ వాతావరణం అందించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో అభివృద్ధి పనుల అంచనా వ్యయంలో 40 శాతం నిధులను ప్రభుత్వం ముందస్తుగా సమకూర్చగా, మిగిలిన 60 శాతం మొత్తాన్ని కాంట్రాక్టర్ పెట్టుబడిగా సమకూర్చుతారని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్ సమకూర్చిన మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు వడ్డీతో సహా విడతల వారీగా చెల్లించే విధానం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వంపై ఒకేసారి అధిక ఆర్థిక భారం పడకుండా, అవసరమైన పట్టణ మౌలిక వసతుల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తద్వారా ప్రజలకు రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర సౌకర్యాలు త్వరితగతిన అందుబాటులోకి వస్తాయన్నారు.

అలాగే పనుల అమలు, నిధుల చెల్లింపుల్లో నిర్దేశిత విధానాలను పాటిస్తూ పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు కూడా ఆర్థిక భరోసా కల్పించే విధంగా విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తూనే, పట్టణ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వంటి వినూత్న విధానాల ద్వారా పట్టణాల అభివృద్ధిని వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ మందిరం ఏర్పాటుకు స్థల పరిశీలన

గూడూరు (సింధూరదర్శిని)22 సెప్టెంబర్ నెల్లూరుజిల్లా; శ్రీకృష్ణ మందిరం ఏర్పాటుకు దేవాదాయశాఖ డివిజన్ఇన్స్పెక్టర్, గ్రామస్తులు స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్తులు సమాచారం మేరకు చిల్లకూరు మం డల పరిధిలోని కడివేడు గ్రామంలోని సచివాలయం వెనుక వైపు ఉన్న స్థలంలో శ్రీకృష్ణ మందిరం ఏర్పాటుకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ గూడూరు డివిజన్ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గ్రామస్తుల తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈస్థల పరిశీలనలో బుర్రి గోపాల్, రఘు రామయ్య, రామసుబ్బయ్య , సీనయ్య, కృష్ణయ్య, మనోజ్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ఈ నెల 23న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




తిరుపతి (సింధూరదర్శిని) 22 సెప్టెంబర్ తిరుపతిజిల్లా; తిరుపతి జిల్లాలోని యువతలో సృజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను సెట్విన్ సీ ఈ ఓ తో కలసి యశ్వంత్ కుమార్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈ నెల 23 న ఉదయం 9.00 గం.లకు శ్రీ వేంకటేశ్వర పశు వైద్య కళాశాల ఆడిటోరియం న ప్రారంభం అవుతుందని, జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ యువజన ఉత్సవాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. యువజన ఉత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం, పెయింటింగ్, వీధి నాటకం, కథ రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను తదుపరి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికయ్యే విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం, భోజనం, వసతి తదితర సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కలిశాల ఊరేగింపు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకం




కాణిపాకం ( సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం ఉదయం వణిగ వంశస్థులు, మరియు గోనుగుంట బలిజ వంశస్థులచే కలిశాల ఊరేగింపు మరియు ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో మరియు చైర్మన్ ఆలయ అధికారులు ఉభయదారులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి (సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ తిరుపతి జిల్లా ; రైల్వే ప్రాజెక్ట్, భూసేకరణ, జాతీయ రహదారులు పనులు సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనుల ను ప్రణాళికబద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ సేకరణ పనుల పై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావుతో కలసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి లు, టూరిజం ఆర్‌డి రమణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ జనార్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భారత్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ, తహశీల్దార్లు, శ్రీ సిటీ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్ట్ పనులు, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఓబులవారిపల్లి, ఉప్పరపల్లి, పుల్లంపేట, కోడూరుకు సంబంధించి భూ పరిహారాలను త్వరితగతిన పంపిణీ చేయ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు.



# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో తిరిగి సమస్యలు పరిష్కరించాలి

కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నాము

రాబోయే మూడు నెలలలో కుప్పం నియోజకవర్గం వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు






కుప్పం సింధూర దర్శిని: జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు, కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. జిల్లాలో రెండు రోజులు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కుప్పంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న తాత్కాలిక సమావేశ మందిరంలో మంగళవారం ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధిపై ఆయా శాఖల పనితీరుపై , కుప్పం నియోజకవర్గానికి సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో ప్రజల సంతృప్తి స్థాయిపై సమీక్షించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సేవల పర్యవేక్షణ నియోజకవర్గంలో ప్రభుత్వ సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రత్యేక తనిఖీ బృందాలు మరింత యాక్టివ్‌గా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.ప్రజల్లో పెరిగిన సంతృప్తి గతంతో పోలిస్తే ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. గతంలో 70 శాతంగా ఉన్న సంతృప్తి స్థాయి, ఇప్పుడు 74 శాతానికి చేరిందని తెలిపారు, జిల్లాలో కొన్ని శాఖల అధికారులను పనితీరును మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు, నియోజకవర్గంలో కొన్ని శాఖల పనితీరు మెరుగుపరుచు కోవాలని ఆదేశించారు. కుప్పం మున్సిపాలిటీలో విద్యుత్ స్తంభాల అమర్చడానికి రెస్కో ఆధ్వర్యంలో పది రోజులు లోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని ఆదేశించారు, మంచి ఫలితాలు సాధించిన శాఖలను ముఖ్యమంత్రి ప్రశంసిస్తానని తెలిపారు మరల మూడు నెలలు లోపు ప్రజల సంతృప్తి స్థాయి ఏ విధంగా సమీక్షిస్తానని తెలిపారు మీ శాఖలకు సంబంధించిన డేటా మీ వెనకాల ఉంటుందని తెలిపారు, ప్రజలకు మనము సేవకుల మాత్రమే, ప్రజలకు పౌర సేవలు నాణ్యమైన వాటిని అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ డి .ప్రసాదరావు, జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ దుడి జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, కడపిడి వికాస్ మరమత్, జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు జిల్లా కే గర్వకారణం సతీష్ రెడ్డి

ఒకడు పుస్తక ఆవిష్కరణలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి (సింధూర దర్శిని) 22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు జిల్లాకే గర్వకారణమైన ప్రముఖులలో ఒకరుగా గుండ్రా సతీష్ రెడ్డి నిలిచిపోతారని కావలి శాశన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రశంసించారు. ఇటీవల హైదరాబాదులో సతీష్ రెడ్డిపై ఎమెస్కో పబ్లికేషన్స్ ఒకడు సతీష్ రెడ్డి పేరు తో ముద్రించిన పుస్తకాన్ని మంగళవారం నాడు ఆయన కావలి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరిస్తూ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య రైతుబిడ్డగా స్వయంకృషితో శాస్త్రవేత్తగా భారతదేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారని అభినందించారు.కావలి రెడ్డి సంఘం అధ్యక్షుడు వింతా కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సతీష్ రెడ్డి సేవలను గుర్తిస్తూ ప్రముఖ మెజీషియన్ డాక్టర్ బి వి పట్టాభిరామ్ స్మారకంగా హైదరాబాద్లో జరిగిన అవార్డు అందజేసిన క్రమంలో ఎమెస్కో పబ్లికేషన్స్ వారు ఆయన జీవిత చరిత్రను అందమైన పుస్తకముగా రూపొందించి మెగాస్టార్ చిరంజీవి చేత ఆవిష్కరింప చేశారని తెలిపారు. నేటి యువతరానికి ఆదర్శంగా ఉండే ఆ పుస్తకాలు కావలి వాసులకు అందించాలని ఆలోచనతో జడ్పీ బాలికల పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెడ్డి సంఘం కార్యదర్శి డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎంతో ఉత్తేజ కరమైన స్ఫూర్తినిచ్చే సతీష్ రెడ్డి జీవిత విశేషాలు తెలిపే పుస్తకాన్ని సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి ద్వారా కావలిలో మరలా ఆవిష్కరింప చేసుకుని పంపిణీ చేయడం తమ సంఘానికి ఎంతో ఆనందకరమైన విషయమని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి గోవిందయ్య మాట్లాడుతూ సతీష్ రెడ్డి ఒకడు పుస్తకాన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేత చదివించేందుకు కృషి చేస్తామని మంచి పుస్తకాన్ని తమ విద్యార్థులకు అందజేయడంలో సహకరించిన సీనియర్ జర్నలిస్టుని జయప్రతాప్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు గునుపాటి సురేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని, తదితరులు పాల్గొన్నారు.

# గురువులపై గొడ్డలి పార్టీ గుండాల దాడి అమానుషం

తీవ్రంగా ఖండించిన రాష్ట్ర చైర్మన్ కెకె చౌదరి

చిట్వేలి సింధూర దర్శిని: విజయవాడ సాప్ కార్యాలయం దగ్గర తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పడానికి, తమ దగ్గర ఉన్న సర్టిఫికెట్లు చూపించడానికి వచ్చిన ఉపాధ్యాయులను గౌరవంగా వారి మాటలను వినాల్సింది పోయి వారితో ఘర్షణకు దిగడం అత్యంత దురదృష్టకరం, అమానుషం అని రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులను రోడ్డుపైకి లాగి అవమానించడం వైసీపీ రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు. క్రీడల్లో దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చిన యువతను వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం అవమానించకూడదనీ. ఒక ఉపాధ్యాయుడిపై చేయి పడితే అది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదనీ, గురువు అనే వ్యవస్థపై దాడి అని అన్నారు. ఒక ఉద్యోగం వెనుక ఒక యువకుడి సంవత్సరాల కష్టం ఉంటుందనీ. ఒక కుటుంబం ఆశ ఉంటుంది. అలాంటి ఉద్యోగాన్ని రాజకీయంగా అవమానించడం వైసీపీ నాయకుల రౌడీయిజానికి పరాకాష్ట అన్నారు. జగన్ కి, వైసీపీ నాయకులకు ఇప్పుడు ఉద్యోగాలపై ప్రేమ పుట్టిందా? ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల సమస్యలు గుర్తుకురాలేదా ఉద్యోగాలు పొందిన టీచర్లను టార్గెట్ చేసి, వారితో ఘర్షణకు దిగడం ఏ రకమైన ప్రజాస్వామ్యం జగన్ నాయకత్వంలో వైసీపీకి అలవాటైన రౌడీల సంస్కృతిని ఉద్యోగాల కోసం కష్టపడ్డ యువతపైకి తీసుకురావద్దనీ జగన్ మెప్పు కోసం ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలకు తెలుసని. కానీ నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు ఆడటం మాత్రం సహించేది లేదన్నారు. గురువులను గౌరవించే సంస్కృతి మనదనీ. గురువులను అవమానించే రాజకీయ సంస్కృతిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ అంగీకరించరనీ. మంత్రి లోకేష్ అసెంబ్లీలోనే చెప్పారనీ ఆధారాలు ఉంటే తీసుకురండి, చర్చకు సిద్ధమని. మరి ఇప్పుడు మళ్లీ అదే ఆరోపణలు, అదే రాజీనామా డిమాండ్ ఎందుకన్నారు. ఆధారాలు ఉంటే విచారణకు రండి అని. ఈ సర్టిఫికెట్స్ అన్నీ కూటమి ప్రభుత్వం వచ్చాక సృష్టించినవి కావు. క్రీడా సంఘాలు, పోటీలు, సర్టిఫికెట్స్ కి వాటి స్వంత రికార్డులు ఉన్నాయి. జగన్



సిబిఐ అంటున్నారు, రాజీనామా అంటున్నారు. కానీ నిన్న అక్కడ ఉద్యోగం సాధించిన టీచర్లు స్వయంగా వచ్చి మా దగ్గర ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్నాయి, పరిశీలించండి అని చెబితే వాటిని పరిశీలించకుండా అక్కడికి రౌడీ షీటర్ లను తీసుకవచ్చి ఎందుకు రెచ్చగొట్టే విధంగా రాజకీయ నినాదాలు చేసి, గురువులను బూతులు తిడుతూ వారి పైన దాడి చేశారు. వైసీపీ పార్టీ అంటే కోర్టు కాదు, దర్యాప్తు సంస్థ కాదు, సర్టిఫికెట్ ఇష్యూయింగ్ అథారిటీ కాదు. మరి సర్టిఫికెట్ లు ఫేక్ అని తుది తీర్పు చెప్పే అధికారం వారికి ఎవరు ఇచ్చారు. కానీ టీచర్లపై దాడులు చేసి, వారిని అవమానించి, వైసీపీ నాయకులు రాజకీయ రౌడీయిజం చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ఉద్యోగం సంపాదించిన ప్రతి యువకుడి గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత అని రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కెకె చౌదరి పేర్కొన్నారు.

# ఎస్సై కి ఘనంగా సత్కరించిన గణేష్ ఉత్సవ కమిటీ

సిద్ధవటం సింధూర దర్శిని:
గణనాథుడి నిమజ్జన వేడుకల్లో ఎస్సై హారిక కు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు మండలంలోని, పాలకొండ్రాయినిపల్లె గ్రామంలో మంగళవారం వినాయక 17వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆమెకు ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా మండల



ఎస్సై హారిక మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో గ్రామోత్సవం వేడుకలు జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి స్వామి వారి అనుగ్రహం ఉండాలని ఎస్ఐ హారిక తెలిపారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# అభివృద్ధికి మరో అడుగు..

హ్యామ్‌తో రూ.22 కోట్ల పనులకు శ్రీకారం

తిరుమల నుంచి వర్చువల్‌గా హ్యామ్ ప్రాజెక్టుల శంకుస్థాపనలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే

కోవూరు (సింధూరదర్శిని) 22 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హ్యామ్ ప్రాజెక్టుల వర్చువల్ ఫౌండేషన్ కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం తిరుమల నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ. 22 కోట్ల నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

**బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి భారీ నిధులు**

బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే దాదాపు రూ. 68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని గ్రేడ్–2 మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. తాజాగా హ్యామ్ విధానంలో భాగంగా మరో రూ. 22 కోట్ల నిధులు కేటాయించడంతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే చేపట్టిన రూ. 68 కోట్ల పనులకు తాజా రూ. 22 కోట్లను కలిపితే మొత్తం దాదాపు రూ. 90 కోట్లతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఏర్పడిందని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పట్టణంలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గురువులపై దాడి.. వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ: పల్లా

గురువులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని హితవు



విజయవాడ సింధూరదర్శిని: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. విజ యవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేపట్టిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతపై ఆయన స్పందించారు. పాఠాలు చెప్పే గురువులపై చేయిచేసుకోవడం హేయమని, బాధ్యులను ఉపేక్షించకూడదని అన్నారు. ఉపాధ్యాయులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు అంటే గౌరవం లేని వైసీపీ నేతలు ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానించడంతో పాటు దాడులకు దిగారని పల్లా విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించి, కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదన్నారు. స్పోర్ట్స్ కోటా టీచర్లు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలు, పతకాలు నిజమైనవేనని వెల్లడించినా రాజకీయ రాద్ధాంతం చేయడం దేనికని ప్రశ్నించారు. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని పల్లా అన్నారు. ఒక టీచర్ వెనుక ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమ, చదువు, పోటీ, కుటుంబం ఆశలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకులుగా గురువులు నిలుస్తారని పేర్కొన్నారు. అలాంటి ఉపాధ్యాయులను రోడ్లపైకి లాగి అవమానించడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు.

డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు రాజకీయ రాద్ధాంతంగా మారాయని పల్లా అన్నారు. జగన్‌రెడ్డికి విద్యారంగంపై, ఉపాధ్యాయులపై గౌరవం లేదని విమర్శించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన తీరును ఆయన ప్రస్తావించారు. డీఎస్సీపై ఆరోపణలు ఉంటే ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి యువతకు ఉద్యోగ భరోసా కల్పించిందని పల్లా తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నామని చెప్పారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గురువులపై దాడి చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పల్లా కోరారు. ఇలాంటి ఘటనలను ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను కించపరిచే రాజకీయాలు మానుకోవాలని జగన్‌రెడ్డికి హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్య, ఉద్యోగ రంగాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు కొనసాగుతాయని తెలిపారు.



## నాలుగు రోజుల లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

సెన్సెక్స్ 330 పాయింట్లు, నిఫ్టీ 85 పాయింట్లు నష్టపోయిన వైనం

ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాలు

మీడియా, రియల్టీ, మెటల్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ నష్టాలతో ముగిశాయి. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న నిఫ్టీ లాభాల జోరుకు బ్రేక్ పడింది. ప్రధానంగా ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు నష్టాల్లోకి జారాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్ సెంటిమెంట్ బలహీనపడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 329.91 పాయింట్లు (0.44 శాతం) నష్టపోయి 74,529.08 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 85.30 పాయింట్లు (0.36 శాతం) క్షీణించి 23,329.00 వద్ద ముగిసింది. నాలుగు రోజుల వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు హెవీవెయిట్ షేర్లలో లాభాలను స్వీకరించడం మార్కెట్లపై ప్రభావం చూపింది. రంగాలవారీగా చూస్తే.. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. దీనితో పాటు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. మరోవైపు, మీడియా, రియల్ ఎస్టేట్, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. ఈ రంగాల సూచీలు లాభాల్లో ముగియడంతో మార్కెట్ నష్టాలు కొంతమేర పరిమితమయ్యాయి. నిఫ్టీలో ట్రెంట్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బ్రాడర్ మార్కెట్‌లో కూడా బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.08 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం స్వల్పంగా నష్టపోయాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు కొన్ని రంగాల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుని, ఇతర రంగాల్లోకి మళ్లిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## డేటా లేకుండా తక్కువ వ్యాలిడిటీతో ప్రత్యేక వోచర్లు..

టెలికం సంస్థలకు కొత్త నిబంధనలు జారీ

తక్కువ వ్యవధి వాయిస్, ఎస్ఎంఎస్ రీచార్జ్‌లకు ట్రాయ్ అనుమతి

30 రోజులు, అంతకంటే తక్కువ కాలానికి ఎస్టీవీలు

తక్కువ ఆదాయ వర్గాలకు మరిన్ని రీచార్జ్ ఆప్షన్లు

ప్రతి నెల ఒకే తేదీన రీచార్జ్ చేసుకునే సదుపాయం

ఎక్కువ కాలపరిమితి ఉన్న ఎస్టీవీలు కూడా తప్పనిసరి



తక్కువ ఆదాయం ఉన్న టెలికాం వినియోగదారులకు మరిన్ని రీఛార్జ్ ఆప్షన్లు అందుబాటులోకి రానున్నాయి. కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ అవసరాల కోసం తక్కువ కాలపరిమితితో 'ప్రత్యేక టారిఫ్ వోచర్లు' (ఎస్టీవీలు) అందించాలని టెలికాం సంస్థలను ట్రాయ్ ఆదేశించింది. ఈ మేరకు 'టెలికాం కన్స్యూమర్ ప్రొటెక్షన్ (13వ సవరణ) రెగ్యులేషన్–2026'ను మంగళవారం విడుదల చేసింది. కొత్త నిబంధనల ప్రకారం 30 రోజుల కాలపరిమితితో పాటు 30 రోజుల కంటే తక్కువ వ్యవధికి కూడా వాయిస్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉండే ఎస్టీవీలను టెలికాం కంపెనీలు అందించాలి. వినియోగదారులు తమ అవసరానికి తగ్గట్టు, ఆర్థిక స్థితికి అనుగుణంగా రీఛార్జ్ చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని కేంద్ర సమాచార శాఖ తెలిపింది. ప్రతి నెల ఒకే తేదీన రీఛార్జ్ చేసుకునే అవకాశం కూడా ఉండాలి. ఆ తేదీ ఆ నెలలో లేకపోతే చివరి తేదీని పరిగణనలోకి తీసుకోవాలి. వాయిస్, ఎస్ఎంఎస్, డేటాతో కూడిన ఎస్టీవీలకు అందించే కాలపరిమితికి సరిపోయేలా కనీసం ఒక ఎక్కువ వ్యాలిడిటీ వోచర్ కూడా అందుబాటులో ఉంచాలి. 2024లో చేసిన 12వ సవరణ తర్వాత వాయిస్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉన్న ఎస్టీవీలపై ట్రాయ్ సమీక్ష చేపట్టింది. మార్కెట్‌లో ఇలాంటి రీఛార్జ్‌లు తక్కువగా ఉన్నాయని గుర్తించింది. అందులోనూ ఎక్కువ కాలపరిమితి ఉన్న ప్లాన్లే ఎక్కువగా ఉండటంతో తక్కువ వ్యవధి రీఛార్జ్‌లు కోరుకునే వినియోగదారులకు ఆప్షన్లు తగ్గాయని తెలిపింది. వాటాదారుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తాజా నిబంధనలను ఖరారు చేసినట్లు ట్రాయ్ వెల్లడించింది. డేటా అవసరం లేని వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లు అందుబాటులో ఉంచడమే దీని ఉద్దేశమని పేర్కొంది.

### తాటి విత్తనాలు నాటిన అటవీ శాఖ అధికారులు

సిద్ధవటం సింధూరదర్శిని: కడప జిల్లా డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, సిద్ధవటం ఎఫ్ ఆర్ వో నయీమ్ అలీ సూచనల మేరకు మంగళవారం సిద్ధవటం రేంజ్ నందు రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల వెంబడి తాటి విత్తనాలను నాటడం జరిగింది. నయీమ్ అలీ మాట్లాడుతూ తాటి చెట్ల వలన ఆవాసం, ఆహారం, పరాగసంపర్కం, నేల సంరక్షణ మరియు పర్యావరణ సమతుల్యత ద్వారా జీవవైవిధ్యాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం రేంజ్ అటవీ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.




# మీ ఫోన్ స్క్రీన్ గార్డ్ ఇక ఎలా ఉండాలంటే?.. కేంద్రం కొత్త రూల్స్

స్క్రీన్ ప్రొటెక్టర్లకు బీఐఎస్ ప్రమాణాలు తప్పనిసరి – 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలు

ఐఎస్ 19348:2025 ప్రమాణాలను పాటించాలి – గ్లాస్ నాణ్యత, క్లారిటీపై ప్రత్యేక ప్రమాణాలు

ప్యాకేజింగ్‌పై బ్యాచ్ నంబర్, మందం వివరాలు తప్పనిసరి

స్మార్ట్‌ఫోన్లకు వాడే తక్కువ నాణ్యత స్క్రీన్ ప్రొటెక్టర్ల విక్రయాలపై కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఇకపై భారత్‌లో విక్రయించే స్క్రీన్ ప్రొటెక్టర్లు నిర్దేశిత నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ వీటిని 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' (బీఐఎస్) తప్పనిసరి రిజిస్ట్రేషన్ పరిధిలోకి తీసుకొచ్చింది. 2027 ఏప్రిల్ 1 నుంచి ఐఎస్ 19348:2025 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న స్క్రీన్ ప్రొటెక్టర్లనే విక్రయించాల్సి ఉంటుంది.

### ఆరు నెలలకు పైగా గడువు

సెప్టెంబర్ 21న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌లో 'స్క్రీన్ ప్రొటెక్టర్స్ ఫర్ స్మార్ట్‌ఫోన్స్'ను తప్పనిసరి రిజిస్ట్రేషన్ పరిధిలోకి చేర్చింది. తయారీదారులు, దిగుమతిదారులు కొత్త నిబంధనలకు అనుగుణంగా ఉత్పత్తులను సిద్ధం చేసుకునేందుకు 2027 ఏప్రిల్ 1 వరకు గడువు ఇచ్చింది. అంటే ఈ నిబంధనలు వెంటనే అమల్లోకి రావు. ఆ తేదీ నుంచి బీఐఎస్ ప్రమాణాలను పాటించడం తప్పనిసరి అవుతుంది.

### నాణ్యతపై ప్రత్యేక ప్రమాణాలు

కొత్త ఐఎస్ 19348:2025 ప్రమాణంలో గ్లాస్ నాణ్యత, పరిమాణం, గ్లాస్ బలం, ఉపరితల నాణ్యతకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. స్క్రీన్ ప్రొటెక్టర్ ఎంత మేరకు కాంతిని ప్రసారం చేయాలి, కనిపించే లోపాలు ఎలా ఉండాలనే అంశాలనూ ఇందులో పేర్కొన్నారు. అంటుకునే పదార్థం, యాంటీ–షాటర్ ఫిల్మ్, ఆయిల్ నిరోధక కోటింగ్, యాంటీ–గ్లేర్, బ్లూ–లైట్ ఫిల్టరింగ్, ప్రైవసీ ఫిల్మ్‌లకు సంబంధించిన అంశాలూ ప్రమాణాల్లో ఉన్నాయి.



### ప్యాకేజింగ్‌పై వివరాలు తప్పనిసరి

స్క్రీన్ ప్రొటెక్టర్ల ప్యాకేజింగ్‌పై తయారీదారు పేరు, బ్యాచ్ నంబర్, మందం వంటి కీలక వివరాలను అందించాల్సి ఉంటుంది. కొత్త ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను పరీక్షించిన తర్వాతే విక్రయించాల్సి ఉంటుంది. తయారీదారులు, దిగుమతిదారులు ఈ నాణ్యత నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.

### కొనుగోలుదారులకు ఏం మారుతుంది?

కొత్త నిబంధనలతో మార్కెట్‌లో నాణ్యమైన స్క్రీన్ ప్రొటెక్టర్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం వివిధ ధరల్లో బ్రాండెడ్ నుంచి బ్రాండ్ లేని ఉత్పత్తుల వరకు స్క్రీన్ గార్డులు, టెంపర్డ్ గ్లాస్‌లు లభిస్తున్నాయి. ఇకపై తయారీదారులు, దిగుమతిదారులు నిర్దేశిత నాణ్యత ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది.

ధరలు పెరుగుతాయా?

స్క్రీన్ ప్రొటెక్టర్ల ధరలు పెరుగుతాయని కేంద్రం జారీ చేసిన గెజిట్‌లో ఎలాంటి ప్రకటన లేదు. నిర్దిష్ట ఉత్పత్తులను మార్కెట్ నుంచి తొలగిస్తామని కూడా చెప్పలేదు. అయితే అదనపు పరీక్షలు, ధ్రువీకరణ వంటి నిబంధనల కారణంగా కొంతమంది తయారీదారులు, దిగుమతిదారుల నిర్వహణ విధానాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నిబంధన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చట్టం–2016 కింద జారీ అయింది.

# గర్బాకు ముస్లిం యువకులు ఒంటరిగా రావొద్దు...

బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు – గర్బాకు ముస్లిం యువకులు ఒంటరిగా రావొద్దన్న బీజేపీ ఎమ్మెల్యే

తమ సోదరీమణులు, కుమార్తెలను వెంట తీసుకురావాలని వ్యాఖ్య – లవ్ జిహాద్ జరగనివ్వమంటూ రామేశ్వర్ శర్మ హెచ్చరిక

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్, ఎంఐఎం తీవ్ర అభ్యంతరం – నవరాత్రి వేళ మధ్యప్రదేశ్‌లో రాజుకున్న రాజకీయ వివాదం

మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎమ్మెల్యే రామేశ్వర్ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించే గర్బా కార్యక్రమాలకు ముస్లిం యువకులు ఒంటరిగా రాకూడదని, వారి వెంట తమ సోదరీమణులను, కుమార్తెలను తీసుకురావాలంటూ భోపాల్ హుజూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒక బహిరంగ సభలో ప్రసంగించిన రామేశ్వర్ శర్మ, "ముస్లిం యువకులు గర్బా వేడుకలకు ఎందుకు ఒంటరిగా రావాలని భావిస్తున్నారు? అలా రావొద్దు. మీ సోదరీమణులను, కుమార్తెలను కూడా వెంట తీసుకురండి. మా అబ్బాయిలు కూడా సిద్ధంగా ఉన్నారు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గర్బా ఉత్సవాల్లో పాల్గొనాలంటే "జై శ్రీరామ్" అని నినదించాలని, నుదుట తిలకం ధరించడంతో పాటు గో సంరక్షణ చేపట్టాలని ఆయన షరతులు విధించారు.



గర్బాను కేవలం ఒక ప్రదర్శనగా పరిగణించవద్దని, 'లవ్ జిహాద్' వంటి చర్యలకు పాల్పడితే జగదాంబ ఆశీస్సులతో దుష్టశక్తులను అంతం చేయడానికి హిందూ యువత సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. రామేశ్వర్ శర్మ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. భోపాల్ సెంట్రల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరిఫ్ మసూద్ స్పందిస్తూ, ఈ వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని మండిపడ్డారు. శర్మ తన వైఖరిని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ముస్లింలకు గర్బా వేడుకలతో ఎలాంటి సంబంధం లేదని, అసలు వారు ఆ ఉత్సవాలకు హాజరుకారని మసూద్ స్పష్టం చేశారు. మరోవైపు, ఎంఐఎం మధ్యప్రదేశ్ అధ్యక్షుడు మొహ్సిన్ అలీ ఖాన్ సైతం ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు దేశాన్ని విభజిస్తాయని, శర్మ ముందుగా రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. "బీజేపీలో ఉన్న ముస్లిం నాయకులు తమ సోదరీమణులను, కుమార్తెలను గర్బా వేడుకలకు తీసుకువస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో గర్బా వేదికల వద్ద గుర్తింపు కార్డులను తనిఖీ చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్న తరుణంలో, ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# 'వందేమాతరం పాడకపోతే...' సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

వందేమాతరం పాడనంత మాత్రాన క్రిమినల్ చర్యలు కుదరవన్న సుప్రీంకోర్టు

మతపరమైన, మనస్సాక్షికి సంబంధించిన అభ్యంతరాలకు రక్షణ

జాతీయ గీతంగా వందేమాతరం హోదాను ప్రశ్నించలేమని స్పష్టీకరణ

గాయకుడు టీఎం కృష్ణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు



వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరమైన విశ్వాసాలు లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్‌ను, అలాగే జాతీయ చిహ్నాలను అవమానించకుండా నిరోధించే చట్టం–2026 సవరణను టీఎం కృష్ణ సవాల్ చేశారు. గీతంలోని చివరి నాలుగు చరణాలలో హిందూ దేవతల ప్రస్తావన ఉండటం రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తికి, మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, "వందేమాతరం సుదీర్ఘ కాలంగా జాతీయ గీతంగా కొనసాగుతోంది, దాని హోదాను మేము ప్రశ్నించలేము" అని వ్యాఖ్యానించింది. అయితే, ఆర్టికల్స్ 25, 26 ప్రకారం మత విశ్వాసాలు లేదా వ్యక్తిగత విచక్షణ కారణంగా ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి అభ్యంతరం వ్యక్తం చేస్తే, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. వ్యక్తులు తమ ఇష్టానుసారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చరణాలను పాడవచ్చని లేదా అస్సలు పాడకుండా ఉండవచ్చని కోర్టు అభిప్రాయపడింది. 1986 నాటి చరిత్రాత్మక బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో, మత విశ్వాసాల కారణంగా జాతీయ గీతాన్ని పాడలేమని కోరిన జెహోవా సాక్షుల విభాగానికి చెందిన విద్యార్థులకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. ప్రాథమిక హక్కులను ప్రాథమిక విధులు అధిగమించలేవని ఆ తీర్పు స్పష్టం చేసిందని పేర్కొంది. ప్రస్తుత పిటిషన్‌లో కేవలం క్రిమినల్ చర్యలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే పరిశీలిస్తామని, గీతంలోని సాహిత్యంపై లేదా దాని అధికారిక హోదాపై ఎటువంటి తీర్పు ఇవ్వబోమని న్యాయస్థానం వెల్లడించింది.



# నలభై దాటకుండా యవ్వనంగా ఉండాలనుకుంటున్నారా

## ఈ ఆహారాలన్నీ మీ డైట్‌లో ఉండనివ్వండి

నేటి శ్రామిక మహిళలు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడమే కాకుండా, ప్రపంచంలోని అన్ని ఇతర బాధ్యతలను కూడా నిర్వహిస్తారు. పిల్లల తల్లి అయితే, పిల్లలు, కుటుంబ సభ్యుల బాధ్యత ఉంటుంది. ఉదయం నుండి రాత్రి వరకు, మీరు ఎల్లప్పుడూ బిజీ షెడ్యూల్‌లో పని చేయాలి. మీరు చాలా విషయాలలో మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటున్నారా?

భారతీయ మహిళలు నలభై ఏళ్ళ తర్వాత వృద్ధాప్యం ప్రారంభిస్తారని అనేక అధ్యయనాలు చెబుతు న్నాయి. దీనికి కారణం వారి సొంత శరీరం పట్ల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదు. మీరు వెయ్యి కారణాలలో కూడా మీ శరీరాన్ని సరైన జాగ్రత్తలు తీసుకోగలిగితే, మీ యవ్వనాన్ని నలభై లేదా అరవైలలో కూడా నిలుపుకోవడం సులభం. ఒక నిర్దిష్ట ఆహారం పాటించడం చర్మం మరియు శరీర యవ్వనాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. శరీరం లోపల నుండి వృద్ధాప్యంతో పోరాడే కొన్ని ఆహారాలను ఈ క్రింది లిస్ట్‌లో చూడండి.

**బ్లూబెర్రీస్...**



ప్రతి రోజు మీరు పని కోసం ఎండలో బయటకు వెళ్ళాలి. ఈ సూర్యుడు మరియు కాలుష్యం చర్మంపై ట్యాన్ నల్ల మచ్చలను వదిలేయడమే కాకుండా, చర్మ కణాలను దెబ్బతీస్తుంది. ఇదికాకుండా, పని ఒత్తిడి కూడా ఉంటుంది. ఫ్రీ రాడికల్స్ నిరంతరం శరీరంలో పని ఒత్తిడి నుండి ఉత్పత్తి అవుతున్నాయి. ఇది చర్మంపై ముడతలు నుండి వృద్ధాప్యం యొక్క అన్ని ఇతర నమూనాలను చేస్తుంది. బ్లూబెర్రీస్ శరీరం నుండి ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించే యాంటీ ఆక్సిడెంట్లను అత్యధికంగా కలిగి ఉంటుంది. ఎండ మరియు ఒత్తిడి కారణంగా దెబ్బతిన్న కణాలను నయం చేస్తుంది. బ్లూబెర్రీస్‌లో అవసరమైన విట మిన్ సి కూడా ఉంటుంది. విటమిన్ సి చర్మం ముడతలను దూరంగా ఉంచుతుంది.



**దానిమ్మ...**

శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ రాడికల్స్ సరిగ్గా ఏమిటి? చర్మంలో కొల్లాజెన్ అనే పదార్థం ఉందని, ఇది చర్మాన్ని గట్టిగా ఉంచుతుందని నిపుణులు అంటు న్నారు. అందుకే చర్మం యవ్వనంగా అందంగా కనిపిస్తుంది. ఫ్రీ రాడికల్స్ చర్మంలోని ఈ కొల్లాజెన్‌ను నాశనం చేస్తాయి. ఫలితంగా, చర్మంపై ముడతలు, చక్కటి గీతలు మొదలైనవి కనిపిస్తాయి. అందువల్ల దానిమ్మ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. దానిమ్మ రసం శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తుంది. ఇది మాత్రమే కాదు, కొల్లాజెన్ క్షయం నుండి కూడా రక్షిస్తుంది.

**పుట్టగొడుగులు....**

చర్మం, నలభై ఏళ్లు, నడుము నొప్పి, ఎముక కీళ్ల నొప్పులు మాత్రమే శరీరంలో మునిగిపో తాయి. కానీ కుటుంబ బాధ్యతను నివారించలేము. పని ఒత్తిడిలో శారీరక ఒత్తిడి కారణంగా శరీరం మరింత విచ్ఛిన్నమవుతుంది. వెన్నెముకలో నొప్పి మొదలవుతుంది, మోకాళ్ళలో నీరు పేరుకుపోతుంది. నలభైలలో ఈ వ్యాధులు ఎందుకు సంభవిస్తున్నాయి? భారతీయ మహిళల్లో ఎముక బలహీనతకు కాల్షియం లోపం ప్రధాన కారణమని వైద్యులు అంటున్నారు. మరియు ఈ వ్యాధుల ప్రారంభం ఎముకల బలహీనత కారణంగా ఉంటుంది. పుట్టగొడుగులలో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ డి లేకుండా, ఎముకలు కాల్షియం గ్రహించలేవు. కాబట్టి శరీరంలో విటమిన్ డి మొత్తాన్ని సాధారణంగా ఉంచడానికి, మీరు పుట్టగొడుగులను తినాలి.



**నట్స్...**

కాల్షియం మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్ మరియు సూక్ష్మపోషకాలు వంటి ముఖ్యమైన పోషకాలు కూడా నలభైలలో కనిపిస్తాయి. అదే సమయంలో, శరీరంలో కొలె స్ట్రాల్ పరిమాణం పెరుగు తుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తెస్తుంది. గింజల్లోని వాల్‌నట్ మరియు బాదం కొలెస్ట్రాల్‌ను తగ్గించడా నికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అదే సమయంలో, ఈ గింజలు శరీరంలో లోపం ఉన్న ప్రోటీన్, ఫైబర్ మరియు ఇతర పదార్థాలను కూడా అందిస్తాయి.



**అనాస పండు...**

చర్మంలోని కొల్లాజెన్ అనేక అమైనో ఆమ్లాలతో తయారవుతుంది. నిపుణులు నలభై తరువాత, శరీరంలో ఈ అమైనో ఆమ్లం స్థాయి తగ్గడం ప్రారంభమవుతుంది. ఫలితంగా తగినంత కొల్లాజెన్ ఉత్పత్తి చేయబడదు. పైనాపిల్‌లో మాంగనీస్ లాంటి లోహాలు ఉన్నాయి, ఇవి ఈ అమైనో ఆమ్లాలను తయారు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అందువల్ల, పైనాపిల్ వంటి పండ్లు చర్మం యొక్క యవ్వనాన్ని నిలుపుకోవటానికి ఆహా రం నుండి బయటపడకూడదు.



# ఆసియా క్రీడల్లో మహిళా క్రికెట్ జట్టుకు స్వర్ణం.. ప్రధాని మోదీ ట్వీట్

**ఆసియా క్రీడలు 2026లో భారత్‌కు తొలి స్వర్ణం - మహిళల క్రికెట్ ఫైనల్లో శ్రీలంకపై 147 పరుగుల తేడాతో విజయం**

**దేశం గర్విస్తోందంటూ జట్టును అభినందించిన ప్రధాని మోదీ - చారిత్రక విజయమంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంస**



ఆసియా క్రీడలు-2026లో భారత్ స్వర్ణ పతకాల ఖాతాను ఘనంగా ప్రారంభించింది. భారత మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి, ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. ఫైనల్ పోరులో శ్రీలంకను 147 పరుగుల భారీ తేడాతో ఓడించి, వరుసగా రెండోసారి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా టోర్నీ ఆద్యంతం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత క్రికెట్‌కు ఇదొక అద్భుతమైన విజయం. మన క్రీడాకారిణులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడం అభినందనీయం. వారి ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సమష్టి కృషి అమోఘం. ఈ విజయంతో దేశం గర్విస్తోంది. మీరు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు" అని మోదీ ప్రశంసించారు. మరోవైపు ఆసియా క్రీడల్లో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎంఎంఏ విభాగంలో పతకం సాధించిన సుచికా తరియల్‌ను కూడా ప్రధానమంత్రి అభినందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం భారత జట్టును అభినందించారు. ఈ విజయం చరిత్రలో నిలిచిపోతుందని, రాబోయే తరాలకు, ముఖ్యంగా దేశంలోని యువతకు ఇది గొప్ప స్ఫూర్తిదాయకమని కొనియాడారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ స్పందిస్తూ, షఫాలీ వర్మ, స్మృతి మంధానల అద్భుత భాగస్వామ్యాన్ని, బౌలర్ల ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ చారిత్రక విజయంతో భారత మహిళా జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# టీమిండియాతో ఓడినా గర్వంగా ఉంది..

**ప్రపంచ అత్యుత్తమ జట్టుకు చెమటలు పట్టించాం: జపాన్ కెప్టెన్**

**టీ20 మ్యాచ్‌లో భారత్‌పై జపాన్ అద్భుత పోరాటం**

**కేవలం 2 పరుగుల తేడాతో గట్టెక్కిన టీమిండియా**

**ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టును చివరి బంతి వరకు నిలువరించడం గర్వంగా ఉందన్న జపాన్ కెప్టెన్**

**ఈ గెలుపుతో 200వ టీ20 విజయాన్ని నమోదు చేసిన టీమిండియా**

చారిత్రక టీ20 మ్యాచ్‌లో పసికూన జపాన్ చేతిలో టీమిండియాకు అనూహ్య పరాభవం త్రుటిలో తప్పింది. సానో అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ అద్భుత పోరాట పటిమ కనబరిచింది. చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో భారత్ కేవలం 2 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. ఈ విజయంతో భారత్ తన 200వ టీ20 గెలుపును (సూపర్ ఓవర్లతో కలిపి) నమోదు చేసుకుంది. మ్యాచ్ అనంతరం జపాన్ కెప్టెన్ కెండెల్ కడోవాకి-ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని అన్నాడు. "ఇంత దగ్గరగా వచ్చి ఓడిపోవడం కాస్త ఎక్కువ బాధ కలిగిస్తుంది. అయినప్పటికీ, నా అభిప్రాయంలో ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టును చివరి బంతి వరకు తీసుకురావడం చాలా ప్రత్యేకమైన విషయం. మా జట్టు ప్రదర్శన పట్ల గర్వపడుతున్నాను" అని తెలిపాడు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జపాన్ క్రికెట్ పురోగతిని ప్రశంసించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పాడు. ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌ను జపాన్ బౌలర్లు 32 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 33 పరుగుల లక్ష్య ఛేదనలో 'ఏదైనా సాధ్యమే' అనే నమ్మకంతో బరిలోకి దిగామని కెప్టెన్ ఫ్లెమింగ్ అన్నాడు. అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్ వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లను ఎదుర్కోవడం సవాల్‌గా నిలిచిందని, అయినా చివరి వరకు పోరాడామని పేర్కొన్నాడు. ముఖ్యంగా 17 ఏళ్ల యువ బౌలర్ చార్లీ హింజే 17 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టడంపై ప్రశంసలు కురిపించాడు. ఈమ్యాచ్ నిర్వహణకు సహకరించిన టైటిల్ స్పాన్సర్ సుజుకి, బీసీసీఐ, జపాన్ క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. వాలంటీర్లు, గ్రౌండ్ సిబ్బంది రాత్రంతా శ్రమించి మ్యాచ్‌కు మైదానాన్ని సిద్ధం చేశారని గుర్తు చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని, తదుపరి మ్యాచ్‌లలో గెలిచి ఆసియా క్రీడల్లో నాకౌట్ దశకు చేరుకోవడమే తమ లక్ష్యమని ఫ్లెమింగ్ ధీమా వ్యక్తం చేశాడు.



# టీచర్లపై వైసీపీ దాడులు.. జోగి రమేశ్, వెల్లంపల్లి, దేవినేని అవినాశ్ తదితరులపై కేసులు

**విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద టీచర్లపై దాడి**

**దాడులను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**250 మందికి పైగా వైసీపీ నేతలపై కేసులు నమోదు**



విజయవాడ, సింధూరదర్శిని: విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం ఎదుట టీచర్లపై వైసీపీ నాయకులు, శ్రేణులు జరిపిన భౌతిక దాడి ఉదంతాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. సమాజానికి దిశానిర్దేశం చేసే గురువులపై దౌర్జన్యాలు, భౌతిక దాడులు చేయడాన్ని ఏమాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. దీనిపై వేగంగా స్పందించిన పోలీసులు విజయవాడలోని సూర్యారావుపేట, మాచవరం, కృష్ణలంక పోలీస్ స్టేషన్లలో కలిపి మొత్తం 6 క్రిమినల్ కేసులు నమోదు చేశారు. 250 మందికి పైగా వైసీపీ నాయకులు, శ్రేణులు, రౌడీషీటర్లపై హత్యాయత్నం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి, చట్టవిరుద్ధంగా గుమిగూడటం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కేసులు నమోదైన వారిలో మాజీ మంత్రులు జోగి రమేశ్, వెల్లంపల్లి శ్రీనివాస్, నేతలు జక్కంపూడి రాజా, దేవినేని అవినాశ్, పేర్ని కిట్టు, నాగార్జున యాదవ్ తదితరులు ఉన్నారు. మరోవైపు వైపు, వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు రవిచంద్రను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి మాచవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడిలో పాల్గొన్న పలువురు రౌడీషీటర్లను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి.

# సినిమా న్యూస్

## 'రామ్ అండ్ లీలా' (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!



ఈ మధ్య కాలంలో డిఫరెంట్ కంటెంట్‌ను టచ్ చేయడానికే మేకర్స్ ఉత్సాహాన్ని చూపుతున్నారు. కాన్సెప్ట్ కొత్తగా అనిపిస్తే చాలు చూడటానికి ఆడియన్స్ ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమానే 'రామ్ అండ్ లీలా'. రియో రాజ్ - వర్తిక జైన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, ఆగస్టు 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఇప్పుడు ఈ సినిమా తమిళంతో పాటు, తెలుగు .. మలయాళ .. కన్నడ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 18వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

రఘురామ్ (రియో రాజ్) ఒక మిడిల్ క్లాస్ కుటుంబానికి చెందిన యువకుడు. తండ్రి ఆర్టీసీలో డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడు. కొన్ని కారణాల వలన, తండ్రికి .. కొడుకుకి మధ్య మాటలు ఉండవు. ఇద్దరి మధ్య తల్లి .. చెల్లి రాయబారం చేస్తుంటారు. వయసు 30 దాటుతున్నా పెళ్లి కాకపోవడంతో రఘురామ్ టెన్షన్ పడుతూ ఉంటాడు. తాను నచ్చలేదని చెబుతున్న అమ్మాయిల సంఖ్య పెరిగిపోతూ ఉండటంతో, ఇక ఎవరినైనా ముగ్గులోకి లాగేసి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు.

అమ్మాయిలు ఎక్కువమంది తారసపడతారనే ఉద్దేశంతోనే అతను లోకల్ ట్రైన్ లో తిరగడం మొదలుపెడతాడు. మొత్తానికి అతని ప్రయత్నం ఫలించి, 'లీలా'( వర్తిక జైన్) పరిచయమవుతుంది. సాయంత్రం 6 గంటల తరువాత తనని కలిసే ప్రయత్నం చేయవద్దనీ, అలా అయితేనే అతనిని ప్రేమిస్తానంటూ ఆమె షరతు పెడుతుంది. అందుకు రఘురామ్ ఒప్పుకుంటాడు. తన ఫ్యామిలీకి పరిచయం చేస్తాడు. అందమైన అమ్మాయి కోడలిగా రాబోతున్నందుకు ఆమె ఎంతో సంతోష పడుతుంది. ఇక లీలా తన ఇంటికి రావొద్దని చెప్పినా వినిపించుకోకుండా రఘురామ్ వాళ్ల ఇంటికి వెళతాడు. సాయంత్రం 6 గంటల తరువాత ఆమెను ఎందుకు కలవకూడదో చెప్పమని నిలదీస్తాడు. తన పూర్వీకులు ఏలియన్స్ అనీ, సాయంత్రం 6 దాటిన తరువాత తాను అబ్బాయిగా మారిపోతానని చెబుతుంది లీలా. అప్పుడు రఘురామ్ ఏం చేస్తాడు? లీలను పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకుంటాడా ? అనేది మిగతా కథ.

వయసు ముదిరిపోతుందని కంగారుపడిపోయిన రఘు రామ్, నానా కష్టాలుపడి ఒక అమ్మాయిని లైన్లో పెడతాడు. ఆ అమ్మాయినే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. తన ప్రేమను పెళ్లి పీటల దిశగా తీసుకుని వెళుతున్న సమయంలో, ఆమె ఏలియన్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అమ్మాయని తెలుస్తుంది. అప్పుడు అతను ఎలా రియాక్ట్ అవుతాడనే అంశం చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకున్నాడు.

హీరో పెళ్లి లేటైపోతోందని టెన్షన్ పడిపోతూ అమ్మాయిల వెంటపడుతూ ఉండటం, అందమైన అమ్మాయి లైన్లో పడగానే మురిసిపోవడం వంటి సన్నివేశాలతో ఫస్టాఫ్ చాలా సరదాగా .. సందడిగా నడిచిపోతుంది. ఆ అమ్మాయి ఏలియన్ ఫ్యామిలీకి చెందింది అనే విషయం తెలిసిన తరువాత మొదలయ్యే గందరగోళంతో సెకండాఫ్‌కి సంబంధించిన సన్నివేశాలు పరుగులు పెడుతూ ఉంటాయి.

హీరో అందమైన అమ్మాయి వెంటపడుతూ ఉండటం, సాయంత్రం 6 గంటల తరువాత తనని కలిసే ప్రయత్నం చేయవద్దని ఆమె తప్పించుకుంటూ తిరుగుతూ ఉండటం వంటి సన్నివేశాలు సరదాగా అనిపించడమే కాకుండా, అందుకుగల కారణం ఏమిటనేది తెలుసుకోవాలనే కుతూహలం పెరుగుతూ పోతుంటుంది. అయితే ఆ కారణం ఏమిటనేది తెలిసిన తరువాత, కంటెంట్ పై ఆడియన్స్‌కి ఇంట్రెస్ట్ పోతుంది. అక్కడి నుంచి గ్రాఫ్ పడిపోవడం మొదలవుతుంది.

లీలా తాను ఏలియన్ ఫ్యామిలీకి చెందినదానిగా చెప్పుకోవడం వలన కొంత ఆసక్తి తగ్గితే, సాయంత్రం 6 గంటల తరువాత తాను అబ్బాయిగా మారిపోతానని చెప్పడం .. కంటెంట్ ను మరింత నీరు గారుస్తుంది. దర్శకుడు ఇక్కడి నుంచి ఒక గందరగోళాన్ని క్రియేట్ చేసి అందులో నుంచి కామెడీని రాబట్టాలని చూశాడు. కానీ ఆశించిన స్థాయిలో అది వర్కౌట్ కాలేదు.

ఎప్పుడైతే తాను ఏలియన్ ఫ్యామిలీ నుంచి వచ్చానని హీరోయిన్ చెప్పిందో అక్కడి నుంచే ఈ కథ ఆడియన్స్ కి దూరంగా వెళుతుంది. ఇక సాయంత్రం 6 గంటలు దాటగానే అబ్బాయిగా మారిపోతాననే విషయం కనెక్ట్ కాలేకపోయింది. ఈ కథలో కొత్త పాయింట్ అని దర్శకుడు దేనినైతే అనుకున్నాడో, ఆ పాయింట్ వాస్తవానికి దూరంగా వెళ్లిపోయింది. కామెడీని వర్కౌట్ చేయలేక కుంటుపడింది.

రియోరాజ్ - వర్తికతో పాటు మిగతా ఆర్టిస్టులంతా బాగానే చేశారు. మల్లికార్జున్ ఫొటోగ్రఫీ .. అంకిత్ మీనన్ సంగీతం .. శివ ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. ఫస్టాఫ్ సరదాగా అనిపించిన ఈ సినిమా, సెకండాఫ్ లో గందరగోళంలో పడేస్తుంది. నమ్మలేని విషయాలను జీర్ణించుకోలేకపోయిన ఆడియన్స్, గండం గడిచిందిరా బాబూ అనుకునేలా చేస్తుంది.

**సినిమా వివరాలు**

సినిమా పేరు: రామ్ అండ్ లీలా
జానర్: కామెడీ, సైన్స్ ఫిక్షన్
విడుదల తేదీ: 2026-09-18
తారాగణం: రియోరాజ్, వర్తిక జైన్, బాలాజీ త్యాగరాజన్, చేతన్, మునిష్కాంత్, మాళవిక అవినాష్
దర్శకుడు: రామచంద్రన్ కన్నన్
సంగీతం: అంకిత్ మీనన్
బ్యానర్: ట్రైడెంట్ ఆర్ట్స్
సమీక్ష: పెద్దింటి
రామ్ మరియు లీలా రేటింగ్: 5కి 2.00

## నాని కెరీర్‌లోనే రికార్డ్ బిజినెస్.. 'ది ప్యారడైజ్' బ్రేక్ ఈవెన్ టార్గెట్ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!

-నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం
-విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తున్న ప్రీ రిలీజ్ బిజినెస్
-ప్రపంచవ్యాప్తంగా రూ.103 కోట్లకు అమ్ముడైన థియేట్రికల్ హక్కులు
-క్లీన్ హిట్ కావాలంటే రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు తప్పనిసరి
-భారీ అంచనాల నడుమ రేపు రాత్రి నుంచే ప్రీమియర్ షోలు



నేచురల్ స్టార్ నాని, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'దసరా' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో ఈకొత్త చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ అంచనాలకు తగ్గట్టే 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే సరికొత్త చరిత్ర సృష్టించింది. నాని కెరీర్‌లోనే అత్యధికంగా ప్రపంచవ్యాప్తంగా రూ.103 కోట్ల మేర థియేట్రికల్ ప్రీ రిలీజ్ బిజినెస్ జరుపుకొని సంచలనం రేపింది. ఈ చిత్రం బుధవారం రాత్రి నుంచే ప్రీమియర్ షోలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. 'దసరా' సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడంతో 'ది ప్యారడైజ్' చిత్రంపై ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన బజ్ ఏర్పడింది. ఫలితంగా, నాని కెరీర్‌లో తొలిసారిగా ఒక చిత్రం ప్రీ రిలీజ్ థియేట్రికల్ బిజినెస్‌లోనే వంద కోట్ల మార్కును దాటింది.
ఏరియాల వారీగా బిజినెస్ వివరాలు చూస్తే.. రెండు తెలుగు రాష్ట్రాలైన నైజాం, సీడెడ్, ఆంధ్రా ప్రాంతాల్లోనే హక్కులు సుమారు రూ.75 కోట్లకు అమ్ముడయ్యాయి.
ఇక కర్ణాటక, మిగిలిన భారతదేశం, ఓవర్సీస్ హక్కులు కలిపి మరో రూ.28 కోట్లు పలికాయి. దీంతో మొత్తం థియేట్రికల్ బిజినెస్ రూ.103 కోట్లకు చేరింది. ఈ భారీ వ్యాపారం నేపథ్యంలో సినిమా లాభాల్లోకి రావాలంటే భారీ వసూళ్లనే సాధించాల్సి ఉంటుంది. బయ్యర్లు పెట్టిన పెట్టుబడి తిరిగి రావాలంటే (బ్రేక్ ఈవెన్) సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.104 నుంచి రూ.105 కోట్ల షేర్ వసూలు చేయాలి. గ్రాస్ రూపంలో చెప్పాలంటే ఇది సుమారు రూ.200 కోట్లకు సమానం. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే బ్రేక్ ఈవెన్ కావాలంటే దాదాపు రూ.150 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టాల్సి ఉంటుంది. ఇది నాని ప్రస్తుత మార్కెట్ స్థాయికి ఇది అతిపెద్ద టార్గెట్ అయినప్పటికీ, సినిమాపై ఉన్న అంచనాలు, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే తొలివారంలోనే లక్ష్యాన్ని చేరుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



జాన్వీ కపూర్ వీపు కనిపించే తెల్లని దుస్తులలో స్వచ్ఛమైన సొగసు. సహజసిద్ధమైన ఆకర్షణను వెదజల్లుతూ, బాలీవుడ్ తార జాన్వీ కపూర్ డ్రేప్డ్ స్లీవ్స్ మరియు క్రాస్-క్రాస్ బ్యాక్ డిజైన్‌తో కూడిన ఒక దివ్యమైన తెల్లని వీపు కనిపించే దుస్తులలో అద్భుతంగా కనిపిస్తున్నారు.

## రష్మిక అంకితభావం అద్భుతం..

**ఆమెతో పనిచేయడం మరిచిపోలేని అనుభూతి:**

**'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లే**

**పుట్టినరోజున రష్మికపై ప్రశంసలు కురిపించిన దర్శకుడు రవీంద్ర పుల్లే**

**ఆయన దర్శకత్వంలో 'మైసా' చిత్రంలో నటిస్తున్న రష్మిక మందన్న**

**రష్మికతో పనిచేయడం స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య**

**'మైసా' సినిమా కోసం రష్మిక ఎంతో అంకితభావంతో పనిచేశారని కితాబు**

రష్మిక మందన్న ప్రధాన పాత్రలో తాను దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా' గురించి, ఆమెతో తనకున్న అనుబంధం గురించి దర్శకుడు రవీంద్ర పుల్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రష్మికతో కలిసి పనిచేయడం ఒక స్ఫూర్తిదాయకమైన, మర్చిపోలేని అనుభూతి అని ఆయన అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ పోస్ట్ చేశారు. "కొన్ని పుట్టినరోజులు కేవలం శుభాకాంక్షల వల్ల ప్రత్యేకంగా నిలుస్తాయి. కానీ ఈ పుట్టినరోజు మాత్రం ఆ విషెస్ చెప్పిన వారి వల్ల మరింత ప్రత్యేకంగా మారింది. నాకు కాల్స్, మెసేజ్‌లు, పోస్టుల ద్వారా విషెస్ చెప్పిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీరు చూపించిన ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది" అంటూ రవీంద్ర తన పోస్టులో పేర్కొన్నారు.
అనంతరం 'మైసా' చిత్రం గురించి ప్రస్తావిస్తూ.. "మా ప్రయాణంపై నమ్మకం ఉంచి, 'మైసా' చిత్రాన్ని ఇంతగా ఆదరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనిది. ఈ కల నిజం కావడానికి అండగా నిలిచిన నా టీమ్, కుటుంబం, స్నేహితులు, ముఖ్యంగా రష్మిక మందన్న గారికి నేను ఎంతో రుణపడి ఉంటాను" అని ఆయన వివరించారు. రష్మిక గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "ఈ సినిమాను నమ్మి, ఎంతో విశ్వాసంతో నిలబడిన రష్మిక గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. 'మైసా' కోసం ఆమె ఎంతో నిజాయితీ, అంకితభావం, హృదయంతో పనిచేశారు. ఆమెతో కలిసి పనిచేయడం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ ప్రయాణంలో ఆమె ఒక ముఖ్యమైన భాగం కావడం సంతోషంగా ఉంది" అని రవీంద్ర పుల్లే తెలిపారు. "మీ అందరి ప్రేమ నన్ను మరింత బాధ్యతాయుతంగా ఉండేలా చేస్తుంది. మెరుగైన పని చేయడానికి నన్ను ప్రోత్సహిస్తుంది. మరిన్ని మంచి కథలతో మీ ముందుకు వస్తాను. ఈ ప్రయాణంలో అందరం కలిసి ముందుకు సాగుదాం" అని చెబుతూ ఆయన తన పోస్టును ముగించారు. ప్రస్తుతం రవీంద్ర పుల్లే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662